



# సూర్య


www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

బుధవారం 01 అక్టోబర్ 2025


## మొదలైన అసంతృప్తులు టిక్కెట్ల కోసం

# నేతల ఆశలు



**కొండాపూర్, మేజర్ న్యూస్**

స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన వెంటనే రాజకీయ పార్టీల్లో అసంతృప్తి మొదలైంది. ముఖ్యంగా జడ్పీటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాల కోసం ఆశలు పెట్టుకున్న నేతలు టిక్కెట్లు దక్కవనే అనుమానంతో ఆందోళన చెందుతున్నారు. ప్రధాన పార్టీల్లో అవకాశం లభించకపోతే పక్క పార్టీల్లో చేరేందుకు సిద్ధమవుతున్నారు.ప్రధాన పార్టీల్లో ఇప్పటికే చేరికలు మొదలయ్యాయి. టిక్కెట్ దక్కదని ముందే అంచనా వేసుకున్న కొందరు నేతలు ఇతర పార్టీల్లో చేరేందుకు చర్చలు ప్రారంభించారు. గ్రామస్థాయిలో సర్పంచ్ స్థానాన్ని ఆశించిన వారు కూడా పార్టీ మద్దతు లభించకపోతే మరో పార్టీలో ఆశ్రయం పొందేందుకు వెనుకాడటం లేదు.ఆర్థిక బలం ఉన్న నేతలు మరింత దూకుడుగా కదులుతున్నారు. “ఏ పార్టీ అయినా సరే, ఒక

మిగతా 2 లో..

## ఎన్నికల నిబంధనలను కఠినంగా అమలు చేయాలి



**జిల్లా కలెక్టర్**

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**

ఎన్నికల నిబంధనలను తూచా తప్పకుండా అమలు చేసి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హైమావతి ఎన్నికల జిల్లా నోడల్ అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమ అగ్రవాల్ తో కలిసి జెడ్పిటిసి, ఎంపిటిసి మరియు

మిగతా 2 లో..

## ఘనంగా బతుకమ్మ సంబరాలు



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి లో బతుకమ్మ సంబరాలు నిర్మలా జగ్గారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నాడు ఘనంగా జరిగాయి. చెరువు కట్ట వద్ద ఏర్పాటుచేసిన 30 ఫీట్ల బతుకమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది జగ్గారెడ్డి, కూతురు జయారెడ్డి బతుకమ్మ సంబరాల్లో డాన్సులు చేస్తూ బతుకమ్మలు ఆడుతూ మహిళలను హుషారు ఎత్తించారు. చెరువు కట్టపై ప్రత్యేక విద్యుత్ దీపాల వెలుగులలో కళాకారుల ఆటపాటలు డప్పు చప్పులతో సంగారెడ్డి మార్మోగి పోయింది సంగారెడ్డి లోని మహిళలు చెరువు కట్టపైకి వచ్చి బతుకమ్మలు ఆడుతూ జగ్గారెడ్డి డ్యాన్సుకు మైమరిచిపోయారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ సంగారెడ్డి మహిళలు బతుకమ్మ ఆడుకోవడానికి ప్రత్యేక అభివృద్ధి ప్రణాళికతో చెరువు కట్టను సుందరీ కరణ చేస్తున్నామని వచ్చేసంవత్సరం మరింత సుందరంగా ఆధునీకరిస్తామని తెలిపారు. మెహబూబ్ సాగర్ చెరువును మరింత

మిగతా 2 లో..

### ప్రభుత్వ ఉద్యోగులు , రాజకీయ పార్టీ ప్రతినిధులు

## ఎంసిసి కచ్చితంగా పాటించాలి

### జిల్లా కలెక్టర్



**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.**

ంండవ స్థానిక సంస్థల ఎన్నికల 2025, ఎంపీటీసీ , జడ్పీటిసి , సర్పంచ్, వార్డు సభ్యుల స్థానిక ఎన్నికల ఏర్పాట్లు పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. మంగళ వారం కలెక్టరేట్ సమావేశమందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులు , అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..రాష్ట్ర ఎన్నికల కమిషన్ ,స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో నిన్నటి నుండి ఎంసిసి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) కోడ్ కచ్చితంగా అమలులో ఉంటుందని అన్నారు.ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ పార్టీ ప్రతినిధులు ఎంసిసి నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని తెలిపారు.రాజకీయ పార్టీ ప్రతినిధులకు ఏవైనా సందేహాలు ఉంటే అధికారులతో సమగ్రంగా నివృత్తి చేసుకోలావని తెలిపారు . ఎన్నికల కోడ్ నిబంధనలు , లా ఆర్డర్ నిబంధనలు 100% పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టంగా పేర్కొన్నారు.ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో రాజకీయ పార్టీల నాయకులు, యువత సోషల్ మీడియా

మిగతా 2 లో..

### ఎన్నికల ప్రవర్తన నియమావళిని

## కట్టుదిట్టంగా అమలు చేయాలి

**నిష్పక్షపాతంగా ఎన్నికల విధులను అధికారులు నిర్వహించాలి**

**ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కడు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**రూ 50వేలకు మించి తీసుకెళ్తే ఆధారాలు చూపించాలి**

**ఫిర్యాదుల పరిష్కారం కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు**

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్**

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

స్థానిక సంస్థల ఎన్నికల ఎన్నికల నిర్వహణ పై మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ అదనపు ఎస్పీ మహేందర్ మీడియా సమావేశం నిర్వహించారు.ఈ మీడియా సమావేశం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో 21 మండలాలు, 492



మిగతా 2 లో..

# మొదలైన అసంతృప్తులు టిక్కెట్ల కోసం నేతల ఆశలు

(మొదటి పేజీ తరువాయి..)

సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి ఏదో ఒక పదవిని పొందాలని సంకల్పంతో వ్యూహాలు రచిస్తున్నారు.రాబోయే రోజుల్లో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైతే అసంతృప్తి బహిరంగమవుతుంది. టిక్కెట్ లభించని నేతలు ఎవరెవరు ఏ పార్టీలోకి వెళ్తారో స్పష్టత రానుంది. మరోవైపు, ప్రజలు ఎవరిని ఆదరిస్తారు, అన్నది ఆసక్తికరంగా మారింది.పదవి లక్ష్యమే ముఖ్యమని భావిస్తున్న నేతలు పార్టీలు మార్చడం ఎంత వరకు సఫలమవుతుందో, ప్రజలు ఎలా స్పందిస్తారో త్వరలో తేలనుంది.

# ఎన్నికల నిబంధనలను కఠినంగా అమలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)



గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు నియమించిన వివిధ జిల్లా స్థాయి కమిటీల జిల్లా నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించి తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లాలో లా అండ్ ఆర్డర్, ఎన్ఫోర్స్మెంట్, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, మ్యాన్ పవర్, బ్యాలెట్ బాక్స్, ట్రాన్స్పోర్ట్, మెటీరియల్, ఎక్స్పెండిచర్, అబ్జర్వర్ నోడల్ డల్ ఆఫీసర్, బ్యాలెట్ పేపర్ పోస్టల్ బ్యాలెట్, మీడియా కమ్యూనికేషన్, హెల్ప్ లైన్ అండ్ కంప్లైంట్స్ రిడ్రెస్సెల్, రిపోర్ట్స్ అండ్ రిటర్న్స్, జోనల్ రూట్ మ్యాప్స్ ప్రిపరేషన్ మరియు రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్, కౌంటింగ్ కేంద్రాల ప్రిపరేషన్ తదితర 15 రకాల కమిటీలను వేసి వాటికి జిల్లా నోడల్ అధికారులను నియమించడం జరిగిందని అన్నారు.ప్రతి నోడల్ అధికారి నిర్వహించవలసిన విధులను స్టేట్ ఎలక్షన్ కమిషన్ స్పష్టంగా తెలియజేసిందని తెలిపారు.విధులను ప్రతి ఒక్క కమిటీ నోడల్ ఆఫీసర్ క్షుణ్ణంగా అవగాహన పెంచుకొని ఎన్నికల విధులలో అమలు పరచాలని అన్నారు. ప్రతి నోడల్ ఆఫీసర్ కలెక్టరేట్ లో ఒక ప్రత్యేక సిస్టం ఏర్పాటు చేసుకొని బాధ్యతగా పనిచేయాలని, అవసరమైన రిపోర్టులను ఎప్పటికప్పుడు అందించాలని, ఎంసిసి బృందాలు ఇప్పటి నుండే చురుగ్గా విధులు నిర్వహించాలని, చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా ఎన్నికల సందర్భంగా ఎలాంటి శాంతి భద్రతల సమస్యల తలెత్తకుండా పోలీస్ వారు పెట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి కుశాల్ కర్, జెడ్పి సీఈఓ రమేష్, డిపిఓ దేవకిదేవి, నోడల్ అధికారులు డిఆర్డిఓ నాగరాజమ్మ, ఆర్డీవోలు సదానందం, చంద్రకళ, రామ్మూర్తి, డిఆర్డిఓ జయదేవ్ ఆర్యా, ఎక్సైజ్ సూపరింటిండెంట్ శ్రీనివాస్ మూర్తి, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, డీఈఓ శ్రీనివాస్ రెడ్డి, డిసిఓ నాగేశ్వరరావు, డిపిఆర్ఓ రవికుమార్, డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ లక్ష్మణ్, జిల్లా హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్ అధికారి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులు , రాజకీయ పార్టీ ప్రతినిధులు ఎంసిసి కచ్చితంగా పాటించాలి

(మొదటి పేజీ తరువాయి..)

వినియోగం విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. జిల్లా లో 25 జెడ్.పీ.టీ.సీ, 261 ఎం.పీ.టీ.సీ స్థానాలకు రెండు విడతలలో ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని , అన్నారు.జిల్లా లో మొత్తం 613 గ్రామ పంచాయతీలకు గాను తొలి విడతలో 334 జీ.పీలు , 2872 వార్డులు , 3 విడతలో 279 జీ.పీలు ,2498 వార్డులో ఎన్నికలు నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించామని అన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమిస్తూ, వారికి మలివిడత శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,జడ్పీ సీఈఓ జానకిరెడ్డి ,డి పి ఓ సాయిబాబా, జిల్లా వెనుకబడినతరగతులసంక్షేమశాఖ అది అధికారి జగదీష్, కాంగ్రెస్ పార్టీ. పాషా. బి ఆర్ ఎస్. తారా సింగ్ . బిజెపి. తులసి రెడ్డి . సిపిఎం. అడివయ్యా . కృష్ణ. ఎంఐఎం. యాకూబ్ అలీ . టిడిపి. బదయ్య. బీఎస్పీ. డేవిడ్ ,సంబంధిత అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ సంబరాలు





(మొదటి పేజీ తరువాయి..)

సుందరంగా ఆధునీకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్ కూన సంతోష్ కిరణ్ గౌడ్ గంగేరి శ్రీహరి, వేలాది గా మహిళలు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలి

గ్రామపంచాయతీలు 4220 వార్డులు ఎన్నికలు ఉన్నాయనారు.జిల్లాలో 21 జడ్పిటిసి, 190 ఎంపిటిసి స్థానాలు ఉన్నాయనీ,మెదక్ జిల్లాలో 523,327 మంది ఓటర్లు ఉన్నారనీ తెలిపారు.అందులో 251,532 పురుష ఓటర్లు ఉన్నారు..271,787 మహిళా ఓటర్లు ఉన్నారు ,ఇతరులు 08 ఉన్నారని పేర్కొన్నారు.జడ్పిటిసి, ఎంపిటిసి సర్పంచ్ లకురెండు దశలలో పోలింగ్ జరుగనుందని ఎన్నికల కోసం 1052 పోలింగ్ కేంద్రలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల కోసం 2846 బ్యాలెట్ బాక్స్ సిద్ధం చేశామన్నరూ. ఎన్నికలకోసం 6,600 మంది సిబ్బందికి ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందనీ,మొదటి దశలో మెదక్ రెవెన్యూ డివిజన్ పరిధి 10 మండలాల్లో ఉన్న 99 ఎంపిటిసి స్థానాలకు.. 10 జడ్పిటిసి స్థానాలకు

పోలింగ్ జరుగుతుందనీ సూచించారు.అక్టోబర్ 9 నుండి 11 వరకు ఎంపిటిసి జడ్పిటిసి నామినేషన్ల స్వీకరణ,12 పరిశీలన,తుది జాబితా అక్టోబర్ 15 న వెల్లడి అవుతుందన్నారు.పోలింగ్ అక్టోబర్ 23 జరుగుతుందన్నారు.కౌంటింగ్ నవంబర్ 11న ఉంటుందని సూచించారు.రెండో దశ

నర్సాపూర్ డివిజన్ లోని 5 మండలాలు, తూప్రాన్ డివిజన్ లోని 6 మండలాల పరిధిలోని 11 జడ్పిటిసి 91 ఎంపిటిసి స్థానాలకు పోలింగ్ జరుగుతుందన్నారు.అక్టోబర్ 13 నుండి 15 వరకు నామినేషన్ స్వీకరణ..అక్టోబర్ 19 న క్యాండేట్ ల తుది జాబితా...అక్టోబర్ 27న పోలింగ్..

నవంబర్ 11 న కౌంటింగ్ ఉంటుందన్నారు.గ్రామపంచాయతీ ఎన్నికలు రెండు దశల్లో మెదక్ డివిజన్ 10 మండలాల్లో 244 పంచాయతీ , 2124 వార్డులకు పోలింగ్ ఉంటుందన్నారు.నామినేషన్ స్వీకరణ. అక్టోబర్ 21నుండి 23 వరకు.27న తుది జాబితా విడుదల అయితదన్నారు.నవంబర్ 4 న పోలింగ్ అదే రోజు కౌంటింగ్ నిర్వహించబడుతుందన్నారు.రెండవ విడతలో నర్సాపూర్, తూప్రాన్ డివిజన్ లోని 11 మండలాల్లోని 248 పంచాయతీ కు, 2096 వార్డులకు నవంబర్ 8న పోలింగ్నామినేషన్ స్వీకరణ అక్టోబర్ 25 నుంచి 27వరకునామినేషన్ లో ఉపసంబరణ అక్టోబర్ 31 నవంబర్ 8న పోలింగ్ అదే రోజుకు కౌంటింగ్ ఉంటుందన్నారు రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వస్తుందని, దీనిని కట్టుదిట్టంగా అమలు చేయాలనిఅన్నారు.ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో తక్షణమే ఎన్నికల ప్రవర్తన నియమావళి (ఎన్నికల కోడ్) అమలులోకి వస్తుందని సూచించారు.రాజకీయ పార్టీలు, వివిధ వర్గాలకు చెందిన ప్రజలకు ర్యాలీలు, సభల నిర్వహణకు అనుమతులు నిబంధనల ప్రకారం ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ విధానంలో జారీ చేయాలని ఆయన సూచించారు.ఎన్నికల నేపథ్యంలో అక్రమ నగదు, మద్యం ఇతర ప్రలోభాలకు ఓటర్లు గురికాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, జిల్లాలలో అవసరమైన మేర చెక్ పోస్టులు ఏర్పాటు చేసి విస్తృతంగా తనీఖీలు నిర్వహించాలని, ఆధారాలు లేకుండా 50 వేలకు మించి నగదు ఎవరు ఎన్నికల దృష్ట్యా తీసుకోని వెళ్ళవద్దని అన్నారు. ఎన్నికల సందర్భంగా నిర్వహించే తనిఖీలలో నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని, సదరు జప్తు పై ఎక్కడ పిర్యాదు చేయాలో ఆ వివరాలు రసీదులో నమోదు చేయాలని అన్నారు. ఎన్నికలకు సంబంధించి రిపోర్ట్ లు ప్రతి రోజూ సమర్పించే విధంగా జిల్లాలో వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు.మతం, కులం, ప్రాంతంపై విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, బెదిరింపులకు పాల్పడటం, తప్పుడు ప్రచారాలు చేయడం పై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన కలెక్టర్ పేర్కొన్నారు. రాజకీయ పార్టీలకు, నాయకులకు సమావేశాలు నిర్వహించు కునేందుకు ముందస్తుగా అనుమతి తీసుకోవాలని, ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి అనుమతి ఉంటుందని, రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి వీలులేదని తెలిపారు.రాజకీయ సమావేశాలు ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాలల్లో, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో నిర్వహించరాదని , ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. జిల్లా అదనపు ఎస్పీ అదనపు మహేందర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ సందర్భంగా సామాజిక మాధ్యమాలలో ఎన్నికల యంత్రాంగం పై అపోహలు సృష్టించేలా వచ్చే ఫేక్ న్యూస్ లను ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేసి ఖండించాలని అన్నారులి ఎన్నికల యంత్రాంగంపై నమ్మకం కోల్పోయే విధంగా అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, వివిధ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఘనంగా పెద్ద బతుకమ్మ సంబరాలు



**కొల్చారం మేజర్ న్యూస్ మెదక్**

జిల్లా కొల్చారం మండలం లో ఘనంగా పెద్ద బతుకమ్మ సంబరాలు కొల్చారం మండల గ్రామంలో ఆడపడుచులు బతుకమ్మ వేడుకల్లో ప్రత్యేకంగా కనిపించారు ఈ బతుకమ్మ సంబరాల్లో బతుకమ్మ గౌరమ్మ రంగురంగుల పూలతో అందంగా అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజిస్తారు కొల్చారం లో వాడవాడలో బతుకమ్మలు ఆడుతూ సంతోషాలను వ్యక్తం చేశారు వివిధ గ్రామాల నుంచి పుట్టింటికి వచ్చిన ఆడపడుచులు బతుకమ్మ సంబరాలు ప్రత్యేకంగా జరుపుకున్నారుబతుకమ్మ' పండుగను తెలంగాణ రాష్ట్రంలో భాద్రపదమాసం అమావాస్య నుండి తొమ్మిది రోజుల పాటు జరుపుకుంటారు. ఈ బతుకమ్మ (గౌరమ్మ) పండుగ లేదా సద్దుల బతుకమ్మ పెద్ద బతుకమ్మ పండుగ దసరాకి రెండు రోజుల ముందు వస్తుంది.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత బతుకమ్మను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నారు.రంగు రంగుల పూలను పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ ఒక లయతో అడుగులు వేస్తూ వలయంగా తిరుగుతూ బతుకమ్మ పాటలను పాడతారు. బొడ్డెమ్మతో మొదలు ఎంగిలిపువ్వ బతుకమ్మ, సద్దుల బతుకమ్మ.. ఇలా దేని ప్రత్యేకత దానిదే.. తొమ్మిది రోజుల పాటు కొనసాగే బతుకమ్మలను బావిలో లేదా నీటి ప్రవాహంలో చెరువులో నిమజ్జనం చేస్తారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటల్లో మహిళల తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి, భయం మొదలైనవి ఈ పాటల్లో ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఈ పండుగ ఎంతో ప్రాచుర్యంలోకి వచ్చింది. గత వెయ్యేళ్లుగా బతుకమ్మను తెలంగాణాలో ప్రజలు తమ ఇంటి దేవతగా పూజిస్తున్నారు. కుల్చారం మండలం కేంద్రంలో ఆడపడుచులు బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.



## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



**పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన పెద్ద శంకరంపేట తో పాటు మండల పరిధిలో అన్ని గ్రామాల్లో ఘనంగా పెద్ద బతుకమ్మ సంబరాలు మంగళవారం నిర్వహించారు ఆడపడుచులు బతుకమ్మ వేడుకల్లో ప్రత్యేకంగా కనిపించారు ఈ బతుకమ్మ సంబరాల్లో బతుకమ్మ గౌరమ్మ రంగురంగుల పూలతో అందంగా అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజిస్తారు పెద్ద శంకరంపేట లో వాడవాడలో బతుకమ్మలు ఆడుతూ సంతోషాలను వ్యక్తం చేశారు వివిధ గ్రామాల నుంచి పుట్టింటికి వచ్చిన ఆడపడుచులు బతుకమ్మ సంబరాలు ప్రత్యేకంగా జరుపుకున్నారుబతుకమ్మ' పండుగను తెలంగాణ రాష్ట్రంలో భాద్రపదమాసం అమావాస్య నుండి తొమ్మిది రోజుల పాటు జరుపుకుంటారు. ఈ బతుకమ్మ (గౌరమ్మ) పండుగ లేదా సద్దుల బతుకమ్మ పెద్ద బతుకమ్మ పండుగ దసరాకి రెండు రోజుల ముందు వస్తుంది.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత బతుకమ్మను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నారు.రంగు రంగుల పూలను పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ ఒక లయతో అడుగులు వేస్తూ వలయంగా తిరుగుతూ బతుకమ్మ పాటలను పాడతారు. బొడ్డెమ్మతో మొదలు ఎంగిలిపువ్వ బతుకమ్మ, సద్దుల బతుకమ్మ.. ఇలా దేని ప్రత్యేకత దానిదే.. తొమ్మిది రోజుల పాటు కొనసాగే బతుకమ్మలను బావిలో లేదా నీటి ప్రవాహంలో చెరువులో నిమజ్జనం చేస్తారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటల్లో మహిళల తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి, భయం మొదలైనవి ఈ పాటల్లో ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఈ పండుగ ఎంతో ప్రాచుర్యంలోకి వచ్చింది. గత వెయ్యేళ్లుగా బతుకమ్మను తెలంగాణాలో ప్రజలు తమ ఇంటి దేవతగా పూజిస్తున్నారు. పెద్ద శంకరంపేట మండల కేంద్రంలో ఆడపడుచులు బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.

## ఘనంగా ఏకలవ్యుని జయంతి వేడుకలు



**రామాయంపేట మేజర్ న్యూస్ :**

నిజాంపేట మండల కేంద్రంలో మంగళవారం ఎరుకల ఏకలవ్యుని జయంతి వేడుకలను ఏకలవ్య మండల అధ్యక్షులు కోనేరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి ఏకలవ్యుని చిత్రపటానికి పూలమాల లేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 30న ఆనాదికాలం నుండి ఆదివాసులమైన మేము మా కుల దైవమైనటువంటి ఏకలవ్యుని జయంతి వేడుకలను ఘనంగా జరుపుకుంటామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎరుకల వారిని గుర్తించి ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసేలా చూడాలని జీవన ఉపాధి లేని వారికి జీవనాభివృద్ధి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎరుకల ఏకలవ్యల సంఘం సభ్యులురాజు,పర్శరాములు, ప్రభాకర్,నర్సింలు,పోచయ్య, యాదగిరి,సోని, తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ లో బతుకమ్మ సంబరాలను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి



**తూప్రాన్ మేజర్ న్యూస్**

తూప్రాన్ పట్టణంలోని పెద్ద చెరువు కట్టను సద్దుల బతుకమ్మ నిమజ్జనం కోసం ఏర్పాట్లను పరిశీలించిన తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి, మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి కలిసి పరిశీలించారు, బతుకమ్మ సంబరాలకు ఇబ్బంది ఇబ్బందులు లేకుండా మహిళలు బతుకమ్మ సంబరాలు జరుపుకునే విధంగా పరిశీలించారు, మున్సిపల్ కమిషనర్ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి తెలిపారు, చ ఘటనలు జరగకుండా ఏర్పాట్లు పరిశీలిస్తున్న బతుకమ్మ సంబరాల కోసం చెరువు కట్ట వద్ద మౌలిక సదుపాయాలు లైటింగ్, వాటర్, మహిళలకు ప్రత్యేక చర్యలు ఏర్పాట్లు, మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ ఏ ఈ మధు, మున్సిపల్ సిబ్బంది దుర్గయ్య, బాలకృష్ణ, వార్డు ఆఫీసర్, సిబ్బంది పాల్గొన్నారు,

## మండల ప్రజలకు బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలిపిన వెల్దుర్తి వెంకటేష్ గౌడ్

**రామాయంపేట మేజర్ న్యూస్ :**

నిజాంపేట మండల ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, బతుకమ్మ,విజయదశమి (దసరా)పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడుపై మంచి సాధించి విజయానికి ప్రతీక అయిన ఈ విజయదశమి పండుగ మీ జీవితాల్లో ఆనందాన్ని, సంతోషాన్ని నింపాలని అమ్మలగన్న అమ్మ అయిన దుర్గామాత ఆశీస్సులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అష్ట ఆయురారోగ్యాలతో ఉంటూ తెలంగాణ ప్రజలకు మరింత మంచి పాలన అందించాలని, అలాగే మెదక్ నియోజకవర్గాన్ని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మరింత అభివృద్ధి బాటలో నడిపించాలని ఆ దుర్గమ్మ వారిని వేడుకున్నామన్నారు.అందరికీ ముందస్తుగా బతుకమ్మ (దసరా)పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## అంతిమయాత్రలో పాల్గొన్న.. దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్

**దుబ్బాక మేజర్ న్యూస్:**

అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని చిట్టాపూర్ గ్రామంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ గాజుల రమేష్ తండ్రి అంతిమయాత్రలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్ జిల్లా నాయకులు సోలిపేట ప్రసాద్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ గుండా శంకర్ మండల ఫిషర్ మెన్ అధ్యక్షులు అన్నబోయిన చంద్రశేఖర్ ఆత్మ కమిటీ డైరెక్టర్ షేర్ పల్లి స్వామి సీనియర్ నాయకులు ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు రెడ్డి బాల్ నర్సింలు జంగి బిక్షపతి సిద్ధిని రాజమల్లు నగరం బాల్ నర్సాగౌడ్ రాజు నగరం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న పనులను పరిశీలించిన రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్

**దుబ్బాక మేజర్ న్యూస్:**

అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని చిట్టా పూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న పనులను పరిశీలించిన ఎస్సి ఎస్టీ చైర్మన్ బక్కీ వెంకయ్య.దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశానుసార ప్రకారం మంగళవారం రోజున ఉదయం చిట్టాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్నటువంటి పెయింట్ పనులను రాష్ట్ర ఎస్సిఎస్టీ చైర్మన్ వెంకటయ్య పరిశీలించారు.అనంతరం చైర్మన్ వెంకటయ్య మాట్లాడుతూ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. చైర్మన్ వెంకటయ్య తో పాటు చిట్టాపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ పోతనక రాజయ్య సందీప్ సతీష్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



# ఘనంగా సద్దుల బతుకమ్మ ఉత్సవాలు

- పట్టణంతో పాటు పల్లెలో వాడవాడల్లో బతుకమ్మ ఉత్సవాలు
- బతుకమ్మ వేడుకల్లో భారీ సంఖ్యలో పాల్గొన్న మహిళలు, ఆకట్టుకున్న డీజే చెప్పుల్లు బతుకమ్మ పాటలు









**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి:**

తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగలో భాగంగా మంగళవారం మెదక్ పట్టణంతో పాటు మెదక్ మండలంలోని పరిసర గ్రామాలలో వాడవాడల్లో సద్దుల బతుకమ్మ ఉత్సవాలు వైభవంగా జరిగాయి. తీరొక్క రంగులతో పేర్చిన బతుకమ్మలను తీసుకొని వచ్చి ఒక్క చోట పేర్చి, మహిళలందరూ బతుకమ్మ పాటలు పాడుతూ సంబరాలు జరుపుకున్నారు. గ్రామాలలో సంప్రదాయాన్ని పాటించే బతుకమ్మ పండుగను భక్తి భావంతో జరుపుకున్నారు. దసరా పండుగకు ముందు రోజు జరిగే ఈ పండుగను మహిళలు, యువతులు ఎంతో ఉత్సాహంగా నిర్వహించేందుకు గ్రామాల్లో ఏర్పాట్లు చేశారు.స్త్రీలు ఐదు రకాల వంటకాలైన పులిహోర, పెరుగు అన్నం, చింతపండు అన్నం, నువ్వుల అన్నం, బెల్లం అన్నం వంటి "సద్దులు" సిద్ధం చేసి పూలతో అలంకరించిన బతుకమ్మను ఆరాధిస్తారు. ఊరూరా, కాలనీల వారీగా మహిళలు ఒకచోట చేరి బతుకమ్మ చుట్టూ వలయాలు కట్టి పాటలు పాడుతూ ఆడిపాడుతారు.సద్దుల బతుకమ్మ పండుగలో గౌరమ్మను ఆరాధించి కుటుంబ సుఖశాంతులు, క్షేమాలు కలగాలని కోరుకుంటారు. సామాజిక ఐక్యత, స్నేహం, పంచుకోవడం అనే విలువలకు ప్రతీకగా నిలిచే ఈ పండుగ తెలంగాణ అంతటా మహిళల సంబరాలకు వేదిక గా నిలిచింది. సాయంత్రం లోపు రాష్ట్రంలోని అన్ని పట్టణాలు, గ్రామాల్లో, సద్దుల బతుకమ్మ ఉత్సవాలు ఉత్సాహంగా జరిపి, బతుకమ్మ పండుగకు ముగింపు పలుకుతారు.



# బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..బంగారు బతుకమ్మ ఉయ్యాలో..

- బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించిన..
- బిఅర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్..

**దుబ్బాక మేజర్ న్యూస్:**

ప్రకృతిని ఆరాధించి దైవ సమేతంగా భావించే రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రం.ఈ నేల మీద మొలిచే ప్రతి పువ్వుని తీర్చి దిద్ది గౌరమ్మకు రూపం దిద్ది జరుపుకునే పండుగ....బతుకమ్మ. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగ. ఈ పండగను ఘనంగా నిర్వహించిన బి అర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్. ఈ సందర్భంగా కార్తీక మాట్లాడుతూ తొమ్మిది రోజులపాటు సాగే బతుకమ్మ పండుగకు ఆఖరి రోజు సద్దుల బతుకమ్మ ఆశ్వయుజ శుద్ధ అష్టమి నాడు సద్దుల బతుకమ్మ లేదా 'పెద్ద బతుకమ్మ'గా గౌరమ్మను ఆరాధించడం తరాల నాటి నుండి వస్తున్న మన తెలంగాణ సాంప్రదాయం. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటల్లో మహిళలు తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు,భక్తి,భయం చెప్పుకుంటూ ఆడుతూ పాడుతూ బతుకమ్మ చుట్టూ తిరుగుతారు.ఈ పండగ ప్రతి ఒక్కరి ఇంట్లో ఆనందాన్ని విరజల్లాలని అందరూ సుఖశాంతులతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆ గౌరమ్మని వేడుకుంటూ సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా బతుకమ్మను పేర్చి దుబ్బాక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## శ్రీ దుర్గాదేవిగా వనదుర్గమ్మ

**పాపన్నపేట మేజర్ న్యూస్:**

ప్రసిద్ధి చెందిన పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గాదేవి క్షేత్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా కొనసాగుతున్నాయి. తిమ్మిదవ రోజు మంగళవారం నాడు వనదుర్గామాతను శ్రీ దుర్గాదేవి రూపంలో, ఎరుపు చీర, వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. ఆలయ ఆవరణలో ఉన్న గోకుల్ షెడ్ లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. వేకువ జాము నుంచే ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు కొనసాగిస్తూ భక్తులకు అమ్మవారి దర్శనం కల్పిస్తున్నారు. ప్రతిరోజు నిత్యాన్నదానం కొనసాగుతుంది. ఆయా కార్యక్రమాల్లో ఆలయ సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నేడు శ్రీ మహిషాసురమర్ధిని గా వన దుర్గమ్మ దర్శనం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగ నేడు బుధవారం వనదుర్గామాత శ్రీ మహిషాసురమర్ధినిగా రూపంలో ఎరుపు రంగు వస్త్రంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న మత్స్యశాఖ డైరెక్టర్ గడప దేవేందర్



**తూప్రాన్ మేజర్ న్యూస్**

దేవీ నవరాత్రుల్లో భాగంగా తూప్రాన్ లోని మహంకాళి దేవాలయంలో నిర్వహిస్తున్న అమ్మవారి నవరాత్రి ఉత్సవాలలో ప్రత్యేక పూజలు మెదక్ జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్ గడప దేవేందర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం కమిటీ నిర్వాహకులు గడప దేవేందర్ ను మెమెంటో తో ఘనంగా సన్మానించారు... నవరాత్రుల్లో భాగంగా అమ్మవారికి సుహాసిని పూజ కార్యక్రమాన్ని చేపట్టారు అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కమిటీ ఆర్గనైజర్ తాటి విట్టల్, కోటేశ్వరరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేణుగోపాల్, శ్రీనివాస్ రెడ్డి మహేష్ గౌడ్ పాల్గొన్నారు.

## దేవినవరాత్రోత్సవాలలో పాల్గొన్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**దుబ్బాక మేజర్ న్యూస్:**

దుబ్బాక పట్టణ కేంద్ర పరిధిలోని యువ కిరణం స్పోర్ట్స్ అసోసియేషన్ వారి ఆహ్వానం మేరకు దేవీ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలలు నిర్వహించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి.ఆనంతరం.20వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఐరేని సాయి తేజ గౌడ్ అన్నప్రసాద వితరణ దాత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి దయవల్ల గ్రామ ప్రజలు సుభిక్షంగా వుండాలని ఆయన అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలు కూల్చివేత

**జిన్నారం మేజర్ న్యూస్:**

గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని కాజిపల్లి ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలను రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. మంగళవారం స్థానికుల ఫిర్యాదు మేరకు తాసిల్దార్ దేవదాసు ఆదేశాలతో ఆర్ ఐ జయప్రకాష్ నారాయణ నిర్మాణాలను సిబ్బందితో కూల్చివేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ భూములను ఆక్రమించాలని ప్రయత్నిస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ పండగ శుభాకాంక్షలు



**రామచంద్రపురం మేజర్ న్యూస్**

రామచంద్రపురం డివిజన్ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ గారు ఆధ్వర్యంలో ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా రామచంద్రపురం శ్రీనివాస్



నగర్ సండే మార్కెట్ ఆవరణంలో పెద్ద ఎత్తున హంగు ఆర్భాటాలతో కూడిన ఏర్పాట్లను చేసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళామణులు హాజరై బతుకమ్మ జరుపుకుని, బతుకమ్మ ఆడుకుని ఎంతో సంతోషంగా గడిపారు. ఎన్నడూ లేని విధంగా బతుకమ్మ పండుగ వేడుకలు వైభవంగా నిర్వహించారు. అలాగే పలువురు జడ్జి లు ఎంతోగానో పరిశీలించి, పలు ఉత్తమైన బతుకమ్మ లను ఎంపిక చెయ్యడం జరిగింది. అందులో మొదటి బహుమతిగా 20,000/- రూపాయిల గెలుచుకున్నది ఊరెళ్ల లక్ష్మి, రెండవ బహుమతిగా 15,000/- రూపాయిల గెలుచుకున్నది విజయలక్ష్మి, మూడవ బహుమతిగా 10,000/- రూపాయిలు గెలుచుకున్నది రాములమ్మ, అలాగే ఐదు పట్టు చీరలు కన్సోలేషన్ ప్రైజెస్ గా పలు బతుకమ్మలకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పలువురు ముఖ్య నాయకులు పాల్గొని ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు అందజేశారు.





## బీఎస్పీ గజ్వేల్ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీలో చేరిక.....

**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్...**



గజ్వేల్ బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జ్ గుర్రం ఎల్లం తన అనుచరులతో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంముకుంట నర్సారెడ్డి సమక్షంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పనులను చూసి ప్రజలకు సేవ చేద్దామని ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీలో చేరానని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి రెడ్డమైన రవీందర్ రవి ఉపేందర్ శంకర్ రాగం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్స్





**రామచంద్రాపురం మేజర్ న్యూస్**

భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ ఎం.ఐ.జీ కాలనీ ఫోర్త్ బ్యాచ్ మరియు సాయి బాబా ఆలయం ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో దేవి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి సింధు ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి, సమాజ శ్రేయస్సు, ప్రజల ఆరోగ్యం, అభివృద్ధి కోసం అమ్మవారి దీవెనలు కోరుకున్నారు. అనంతరం ఆమె అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా ప్రసాదం పంపిణీ చేశారు. నవరాత్రి ఉత్సవాలు తెలంగాణ సాంప్రదాయం, భక్తి, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలుస్తున్నాయని కార్పొరేటర్ గారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రతి ఏటా జరిగే ఈ వేడుకలు మహిళల శక్తి, సతీ తత్వాన్ని ప్రతిబింబిస్తూ సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని ఆమె అన్నారు. ప్రజలంతా ఒక చోట చేరి, భక్తి భావంతో అమ్మవారిని ఆరాధించడం సమాజంలో ఐక్యతను, సాంప్రదాయ విలువలను బలపరుస్తుందని సింధు ఆదర్శ్ రెడ్డి గారు ఉత్సవ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



## శ్రీమహాలక్ష్మి దేవి అలంకరణలో శ్రీ రేణుక ఎల్లమ్మ...

**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్...**



మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయంలో శరన్నవరాత్రులు వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం అమ్మవారు శ్రీమహాలక్ష్మి దేవి అలంకరణలో శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మహిళలు పాల్గొని సామూహిక కుంకుమార్చనా కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించి ఓడి బియ్యం అమ్మవారికి సమర్పించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని దేవాలయ ఆవరణలో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు.



## అన్నదాన కార్యక్రమం.....



**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్...**

దేవి శరన్నవరాత్రులు ఉత్సవాల సందర్భంగా కుకునూరుపల్లి మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో దేవీ శరన్నవరాత్రులు ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మంగళవారం దుర్గాదేవి స్వరూపిణిగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా భూరమైన నర్సింలు గౌడ్ మందాల బిక్షపతిగౌడ్ భూరమైన వెంకటేష్ గౌడ్ దాతల సహాయంతో దేవాలయంలో మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

## స్థానిక సంస్థల రిజర్వేషన్లలలో ఓసీలకు అన్యాయం

**సిద్ధిపేట ప్రతినిధి/ కొమురవెల్లి మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు చేపట్టిన రిజర్వేషన్ల ప్రక్రియలో ఓసీలకు అన్యాయం జరిగిందని మండల రెడ్డి సంఘాల కన్వీనర్ జోగ్రీగల మల్లారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అయినా పూర్ లో రెడ్డి సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఓసీలకు స్థానిక సంస్థల రిజర్వేషన్లలో సముచిత స్థానాలు దక్కలేదని తెలిపారు. మండలంలో ఓసీలు అధికంగా ఉన్న గ్రామపంచాయతీలను బీసీలకు కేటాయించి బీసీలు పెద్ద మొత్తంలో ఉన్న గ్రామాన్ని ఓసీలకు రిజర్వ్ చేశారని చెప్పారు. రిజర్వేషన్ల ప్రక్రియను అధికారులు సక్రమంగా నిర్వహించలేదని, రిజర్వేషన్లు పూర్తిస్థాయిలో తప్పుల తడకగా ఉందని, రాష్ట్రవ్యాప్తంగా రిజర్వేషన్లు ఇదే తరహాలో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి రిజర్వేషన్ల ప్రక్రియలో చేర్పులు మార్పులు చేయాలని సూచించారు. ప్రస్తుత రిజర్వేషన్లతో ఎన్నికలు జరిపితే ఓసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. రిజర్వేషన్లను సరిచేసి ఓసీలకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో దండ్యాల దుర్గారెడ్డి, ఊడెం పులిందర్ రెడ్డి, దండ్యాల వెంకటరెడ్డి, వల్లపు రెడ్డి వెంకట్ రెడ్డి, ఆలేటి బాల్ రెడ్డి , సంపత్ రెడ్డి, దండ్యాల లక్ష్మారెడ్డి చల్ల బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చీకూర్తి రోడ్డు క్లోజ్ చేశాం..



## వాహన దారులు వెళ్లొద్దు

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**

ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా మండలంలోని చీకూర్తి రోడ్డుపై ఉన్న వందన పై వరద నీరు ప్రవహిస్తుండడంతో ఆరడుగుండా వాహనదారులు వెళ్ళొద్దని జహీరాబాద్ రూరల్ సిఐ జక్కుల హనుమంతు అన్నారు. ఇందులో భాగంగానే మండలంలోని చాల్కి చౌరస్తా నుంచి బీదర్ వెళ్లే రోడ్డుపై నిత్యం వాహనదారులు వెళుతుంటారు.. చీకూర్తి రోడ్డుపై ఉన్న వంతెనపై నుంచి నీరు ప్రవహిస్తున్నందున ప్రజలు ప్రమాదాలకు గురి కావద్దని ఉద్దేశంతో అధికారులు రాకపోకలు నిలిపివేశారు. ఈ సందర్భంగా ఈ రోడ్డుపై రాకపోకలు నిలిపివేసినట్టు హెచ్చరికలు జారీ చేశారు. అలాగే సింగూరు ప్రాజెక్టు బ్యాక్ వాటర్ కారణంగా మండలంలోని ఆయా గ్రామాల సమీపంలో గల పంట పొలాలు నీట మునిగాయి. దీంతో తీవ్రంగా నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా పంట నష్టపోయిన తమను ఆదుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. పొంగిపొర్లుతున్న చీకుర్తి వంతెనను జహీరాబాద్ రూరల్ సిఐ జక్కుల హనుమంతు, హద్నూర్ ఎస్సై సుజిత్, బిజెపి మండల మాజీ అధ్యక్షుడు ఓంకార్ యాదవ్, నాయకులు విష్ణు, సునర్ పరిశీలించి ఎవరు కూడా ఈ వంతెనపై వెళ్ళవద్దని, వెళ్లి ప్రాణాల మీదకి తెచ్చుకోవాలని సూచనలు సలహాలు చేశారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించి సహకరించాలని వారు కోరారు. ముఖ్యంగా చికూర్తి వంతెనపై నీరు ప్రవహిస్తుండడంతో ప్రజలు ఆ రోడ్డు గుండా వెళ్లకుండా ఉండేందుకు పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు.



# అక్రమ నిర్మాణాలపై ఎమ్మార్వో ఉక్కుపాదం...



**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ మండల పరిధిలోని సుల్తాన్ పూర్ సర్వే నంబర్ 457/2 లో ఇటీవల కొందరు ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు నిర్మిస్తుంటే, మంగళవారం తాసిల్దార్ వై.వెంకటేష్ అక్రమ నిర్మాణాలను జెసిబి సహాయంతో నేలమట్టం చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ వై.వెంకటేష్మాట్లాడుతూ.. ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవు, ప్రభుత్వ భూమి కాపాడటం మన అందరి బాధ్యత అని ఆయన తెలిపారు. అక్రమ నిర్మాణాలు అక్రమణులు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఆయన తెలిపారు. సుల్తాన్పూర్ పరిధిలో 8 బస్మెట్లను నేలమట్టం చేయడం జరిగింది. ఈ కూల్చివేతల్లో ఆర్ఐ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు



# సదాశివపేటలో దసరా సందడి.



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేటలో దసరా సందర్భంగా శాస్త్రి రోడ్డు, సుభాష్ రోడ్ బస్టాండ్ తిలక్ రోడ్డు గాంధీ చౌక్ లు రోడ్లన్నీ కిక్కిరిసిపోతున్నాయి. క్లాత్ షోరూం, షాపింగ్ మాల్స్, బ్యాంగిల్ స్టోర్స్, కిరాణా షాపులు సదాశివపేటలోని శ్రీ సాయి రాం షాపింగ్ మాల్ లో కొనుగోలుదారులతో నిండుకుండలా మారిపోయింది. వ్యాపారస్తులు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా దసరా సందర్భంగా వ్యాపారాలు జోరందుకున్నాయన్నారు. బంగారం, ఎలక్ట్రానిక్ వస్తువులు, దుస్తులు, బట్టలు వంటి వాటి కొనుగోలు పెరుగుతుంది, దీనితో పాటు పండుగ ప్రత్యేక అవసరాలైన డెకరేషన్ సామాగ్రి, పూజా సామగ్రి, స్వీట్లు వంటి వాటి వ్యాపారం కూడా ఊపందుకుంటుంది. వ్యాపారాలు ఈ సమయంలో అమ్మకాలను పెంచుకోవడానికి ప్రత్యేక ఆఫర్లు, లక్కీ డ్రాలు, ఈవెంట్‌లు వంటివి వ్యాపారస్తులు నిర్వహిస్తున్నారు.



# జనసంద్రమై మురిసిన సద్దుల బతుకమ్మ ఉత్సవం

**సాంప్రదాయ కేరింతలతో సద్దుల బతుకమ్మ జాతర...**

**జజ్జనకరే ఆనందోత్సవాల సద్దుల బతుకమ్మ వేడుకలు**

**మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు..**









**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

సద్దుల బతుకమ్మ సంబరాలు అమీన్ పూర్ లో అంబరాన్ని అంటాయి, అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు జానపద గీతాలతో పాటు అలరించిన కళాకారులు, సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకుంటూ మహిళలు పాటలు పాడి నృత్యాలు చేశారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు అందరిని ఆకట్టుకున్నాయి, మహిళలు గుంపులుగా చేరి జజ్జనకరే జనారే భళారే అంటూ సాంప్రదాయ గీతాలు ఆలపించారు. చిన్నారులు కూడా ఉత్సాహంగా పాల్గొని సంబరాలకు చక్కటి శోభ ఇచ్చారు. సమాజంలో ఐక్యమత్యం సోదర భావం ప్రతిఫలించేలా ఈ వేడుకలు సాగాయి, పూల పరిమాణాలతో సాంప్రదాయ వాతావరణం లో అమీన్ పూర్ ఉత్సవ ప్రాంగణం మార్మోగింది. సద్దుల బతుకమ్మ సందర్భంగా దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాటలతో పూలదండలతో మురిసిన సద్దుల బతుకమ్మ వేడుకలు, ఈ వేడుకల్లో మున్సిపల్ తాజా మాజీ ప్రతినిధులు మహిళలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దసరా పండుగ సందర్భంగా ఆశా వర్కర్లకు, పూజారులకు దుస్తులు పంపిణీ



**పటాన్ చెరు మేజర్ న్యూస్**

పటాన్ చెరు డివిజన్ పరిధిలో నిత్యం క్షమిస్తూ ప్రజలకు సేవలందిస్తున్న ఆశా వర్కర్లకు,అలాగే భక్తుడికి దేవుడికి మధ్య వారధిగా నిలుస్తూ నిరంతరం సేవలందిస్తున్న పూజారులకు దసరా పండుగ సందర్భంగా దుస్తులు పంపిణీ చేశారు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఎండిఆర్ ఫౌండేషన్ చైర్మన్ మాదిరి ప్రిథ్వీరాజ్ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్మాట్లాడుతూ"గర్భిణీ స్త్రీల పౌష్టికాహార లోపం లేకుండా ప్రజలకు ప్రభుత్వం అందించే పథకాలను ఆశా వర్కర్లు నిత్యం చేరవేస్తున్నారు. అదే విధంగా పూజారులు తమ కుటుంబంతో కలసి దేవుడి సేవలో జీవితాన్ని అంకితం చేస్తున్నారు. వీరందరికీ దసరా పండుగ సందర్భంగా కొత్త దుస్తులు అందజేయడం ఆనందంగా ఉంది" అని ప్రిథ్వీరాజ్ పేర్కొన్నారు



# బీఆర్ఎస్ లో చేరికలు



**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండలంలోని మల్లెపల్లి గ్రామానికి చెందిన బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరిగిరి కృష్ణమూర్తి, కొత్తగడి అమర్నాథ్, మంగళవారం సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో మల్కాపూర్ శివారులోని ఓ ఫంక్షన్ హాల్ లో టిఆర్ఎస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ కొండాపూర్ మండలంలోని జెడ్పిటిసి ఎంపీపీ పీఠాలను కైవసం చేసుకుని మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు కానుకగా కొండాపూర్ మండలంలో గులాబీ జెండాను రెపరెపలాడించేలా చేయాలని కార్యకర్తలను ఉత్తేజపరిచారు ప్రభుత్వం రైతులను ఎన్నో రకాలుగా ఇబ్బందులు పడుతున్న విషయాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రైతులకు యూరియా కొరత లేకుండా ఆటో డ్రైవర్ కి డబ్బులు ఇచ్చి పంపిస్తే రైతుల వద్దకు యూరియాను తీసుకొచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి దక్కిందన్నారు మళ్ళీ అలాంటి రోజులు రావాలంటే గులాబీ జెండా మండలం మండలంపై ఎగురవేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది ముఖీం,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మ్యాకం విఠల్, జడ్పిటిసి సభ్యులు పద్మావతి పాండురంగం, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు ఎండి రుక్ముద్దీన్, మాజీ మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు రాందాస్, శ్యామ్ రావు, మాజీ సర్పంచులు ప్రకాశం, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ శ్రీహరి, జైరాం, ప్రభు దాస్,ప్రేమనందం, శేఖర్,నాయకులు రవీందర్ నరేందర్, లింగ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మంజీరా నదిలో దూకి యువకుడి ఆత్మహత్య

### జోగిపేట వాసిగా గుర్తింపు



**అందోల్ మేజర్ న్యూస్:**

సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలం శివ్వంపేట మంజీరా నది పరివాహక ప్రాంత బ్రిడ్జి పై నుంచి జోగిపేట కు చెందిన యువకుడు అల్లే లోకేష్ ముదిరాజ్ (34) దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం జరిగింది. ఈ సంఘటన మధ్యాహ్నం 2.37 గంటల ప్రాంతంలో దూకినట్లు సీసీ ఫుటేజీ లో రికార్డ్ అయ్యింది. లోకేష్ గత కొంత కాలంగా క్లింకర యూ ట్యూబ్ ఛానల్ ను నడుపుతున్నాడు. జోగిపేట వైపు నుంచి స్వయంగా కారు నడుపుకుంటూ స్విఫ్ట్ కారులో సంగారెడ్డి వైపు బ్రిడ్జి ప్రక్కన కారు పెట్టి నిముషంలోనే రేలింగ్ దాటి దూకేసాడు. రోడ్డు ప్రక్కన నిలబెట్టిన కారుపై ప్రెస్ అని రాసి ఉండడాన్ని గమనించిన స్థానికులు లోకేష్ కారుగా గుర్తించారు. కారు వదిలేసి బ్రిడ్జి క్రింద కు దూకాడ...లేక వదిలేసి వెళ్లాడా అని చాలా సేపు చర్చించుకున్నారు. అయితే గంటలోపే హైవే సీసీ కెమెరా లో దూకినట్లు రికార్డ్ అయిన ఫుటేజీ బయటకు రావడంతో వాట్సాప్ లలో వైరల్ గా మారింది. లోకేష్ మృతికి కారణాలు ఇంకా తెలియడంలేదు. కుటుంబ కారణాలు కావొచ్చునని అనుమానిస్తున్నారు. మృతుడికి భార్య పిల్లలు ఉన్నారు. లోకేష్ మృతితో జోగిపేట లోవిషాధచాయలు అలుముకున్నాయి.

## దుర్గాదేవిగా అమ్మవారు..

**న్యాల్కల్,సూర్య మేజర్ న్యూస్ :**

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలో భాగంగా మండల కేంద్రమైన న్యాల్కల్ తో పాటు వడ్డీ, డప్పూర్, అత్నూర్ తదితర గ్రామాల్లో ప్రతిష్టించిన అమ్మవారు మంగళవారం నాడు దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా కోర్కెలను తీర్చాలని మహిళలు ఒడి బియ్యాన్ని సమర్పించి గాజులతో అలంకరించి మొక్కలు తీర్చుకున్నారు. అనంతరం ఆలయాలకు వచ్చిన భక్తులకు ఆలయాల పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ పూజ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే వ్యాధులు దూరం



**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**

పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే వ్యాధులు దూరంగా ఉంటాయని న్యాల్కల్ ఎంపీడీవో గూడెం శ్రీనివాస్ తెలిపారు. గ్రామంలో గల హనుమాన్ మందిర్ రోడ్డులో ఉన్న వాటర్ ట్యాంక్ ను క్లీన్ చేయించి బ్లీచింగ్ పౌడర్ వేయించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతిరోజు వాటర్ ట్యాంకులను శుభ్రం చేసి ప్రజలకు నీటిని అందించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. అలాగే నీటిని శుభ్రం చేయకపోవడం వల్ల ఆ నీళ్లను తాగడంతో రోగాల బారిన పడే అవకాశం ఉందన్నారు. అందుకు ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రం చేసుకోవడంతో పాటు ప్రతిరోజు శుభ్రమైన నీటిని త్రాగాలని ప్రజలను కోరారు. ఎంపీడీవో వెంట పంచాయతీ కార్యదర్శి, శ్రీకాంత్ రెడ్డి సిబ్బంది తదితరులు ఉన్నారు.




## ఘనంగా బతుకమ్మ సంబరాలు

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డిలో సోమవారం 36వ వార్డులో మాజీ కౌన్సిలర్ ఉదయ భాస్కర్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి స్థానిక నల్ల పోచమ్మ దేవాలయం ప్రాంగణంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు మహిళలు వేలాదిగా పాల్గొని బతుకమ్మలు ఆడుతూ కళాకారుల ఆటపాటలతో 36వ వార్డులో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ వేడుకలో తాజా మాజీ కౌన్సిలర్ ఉదయభాస్కర్ వెంకట్రాజు కాలనీ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉపాధి అవకాశాలపై శిక్షణ

**జిన్నారం మేజర్ న్యూస్:**



బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలకు చెందిన ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థులకు దసరా సెలవుల నేపథ్యంలో 10 రోజుల ఇంటర్ షిప్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి తెలిపారు. బ్యూటీషియన్ కోర్సులకు సంబంధించి 22 మంది విద్యార్థులకు వివిధ విభాగాల్లో శిక్షణ పొందుతున్నారని తెలిపారు. బాచుపల్లి లోని వైబ్ అండ్ గ్లో బ్యూటీ పార్లర్, బొల్లారంలోని ఆరాధ్య హెర్బల్ బ్యూటీ పార్లర్ శిక్షకులు స్రవంతి, సునీత ఆధ్వర్యంలో విద్యార్థులు శిక్షణ తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. బ్రైడల్ మేకప్, ఫేషియల్, త్రెడ్డింగ్, హెన్నా అప్లికేషన్, వ్యాక్సింగ్, మెహందీ డిజైన్స్ అంశాలలో శిక్షకులు శిక్షణ కల్పిస్తున్నట్లు వివరించారు. ఇంటర్న్ షిప్ కార్యక్రమాన్ని విటిపి ఓరియన్ సంస్థ ప్రతినిధి కిషన్ ఆధ్వర్యంలో కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో ఒకేషనల్ టీచర్ సంతోషి, ఇంటర్ విద్యార్థులు పాల్గొన్నారు.





# అన్నదానానికి మించిన దానం మరొకటి లేదు



**చేర్యాల మేజర్ న్యూస్ :**

అన్నదానానికి మించిన దానం మరొకటి లేదని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ పూజారి శెట్టే యాదగిరి అన్నారు. శ్రీదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని రాంపూర్ గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం వద్ద ప్రతిష్టించిన దుర్గ మాత అమ్మవారికి మంగళవారం ప్రత్యేక అలంకరణ చేపట్టి పంచామృతాభిషేకం, మహామంగళహారతి తీర్థప్రసాద వితరణ చేపట్టారు. ఆలయ పూజారి శెట్టే యాదగిరి ఆధ్వర్యంలో దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ మేరకు భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు మహా అన్నదానం చేయగా పెద్ద ఎత్తున స్వీకరించారు. ఈ సందర్భంగా పూజారి యాదగిరి మాట్లాడుతూ. సేవ, దానాలు చేసే ప్రతి ఒక్కరు ఆలయాలలోనే కాకుండా ఆకలితో అలమటిస్తున్న వారికి కడుపునిండా అన్నం పెట్టి నిరుపేదలకు సేవ చేయడంలో ఎంతో సంతృప్తిని ఇస్తుందని అలానే గొప్ప విషయం అన్నారు. అలానే ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలతో బాగుండాలని దుర్గామాత అమ్మవారిని వేడుకున్నట్లు యాదగిరి తెలిపారు. అన్నదాన కార్యక్రమానికి 50కేజీ ల బియ్యని అందజేసిన బొప్పనపల్లి బాలేష్ ను అభినందించారు.

# ధర్మ రక్షణతో పాటు సామాజిక సేవలో ఆర్ఎస్ఎస్ ముందుంటుంది



**మేజర్ న్యూస్, నంగునూరు:-**

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ధర్మరక్షణ కాకుండా సేవాభావంలో కూడా ముందుంటుందని ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ అమరేంద్ర ప్రసాద్ అన్నారు, ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నంగునూరు మండల కేంద్రంలో స్వయం సేవకులు గణేవేష్ ధరించి గ్రామ ప్రధాన వీధులలో పదసంచాలన చేశారు, అనంతరం ఏర్పాటుచేసిన ఆయుధ పూజ , దసరా ఉత్సవాలు నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కార్యవాహ అమరేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ దేశ సంప్రదాయ సంస్కృతి ధర్మాన్ని కాపాడుతూ ఏదైనా విపత్తు సంభవించినప్పుడు సేవాభావంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ముందుంటారని అని అన్నారు, కరోనా సమయంలో ఎలాంటి భయాందోళన చెందకుండా కరోనా బాధితులకు సేవలందించారు, క్రమశిక్షణకు మారుపేరుగా ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులు ఉంటారని అన్నారు, ఈ కార్యక్రమంలో నంగునూరు ఖండ కార్యవాహ రాగుల వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దాపటెద్దు పుస్తకావిష్కరణ



**మేజర్ న్యూస్, నంగునూరు:-**

ప్రతి ఒక్కరు రైతులకు చేయూత నివ్వాలని, రైతులే నిజమైన శాస్త్రవేత్తలని,రైతుల నేపథ్యం గురించి పుస్తకాలు వ్రాయడం ప్రస్తుత సమాజానికి చాలా అవసరమని రైతు సేవకులు,సామాజిక కార్యకర్త పులి రాజు అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం లోని ముండ్రాయి వ్యవసాయ క్షేత్రంలో మంగళ వారం అక్షర సేద్యం ఫౌండేషన్ దశమ వార్షికోత్సవం జరిగింది. సందర్భంగా భైతి దుర్గయ్య వ్రాసిన "దాపటెద్దు" కథల పుస్తకాన్ని ఎద్దుల మధ్య,ఎడ్లబండి ముందు ఆవిష్కరించారు. ప్రముఖ బాల సాహితీవేత్త గరిపెల్లి అశోక్ భైతి దుర్గయ్య వ్రాసిన బాలల కథల పుస్తకం "అరుగుబడి "ని ఆవిష్కరించి మాట్లాడుతూ బాలల కథలు సిలబస్ లో భాగమేనని, బాలల మంచి నడవడికి కథలు ప్రధానమని అన్నారు. అక్షర సేద్యం ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజు వార్షిక నివేదిక ను సమర్పించారు. ఈ కార్యక్రమంలో నంగునూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి,బాల సాహితీవేత్త పెండోట వెంకటేశ్వర్లు, ప్రముఖ న్యాయవాది వర్కోలు రాజలింగం, ఉపాధ్యాయులు తోరటి రఘురంజన్,అక్షర సేద్యం ఫౌండేషన్ ప్రతినిధులు దూదికట్ల నరేందర్, మ్యాన లలిత,గుజ్జు అశోక్ కుమార్,రంగు నవీన్,భైతి అనిల్ కుమార్,వేల్పుల కవిత, ఉపాధ్యాయులు సత్యలక్ష్మి, మల్లిఖార్జున, భిక్షపతి, పర్శరాములు రాజగోపాల్ పేట ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు శ్యామల, ప్రదీప్, ప్రణయ్, మహేశ్, శేఖర్, మహేశ్ సమీప పోలాల రైతులు పాల్గొన్నారు. ఓ

# యూరియా పక్కదారి పట్టకుండా చూడాలి

## జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి

**మేజర్ న్యూస్, నంగునూరు:-**

యూరియా పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకోవాలని సిద్ధిపేట జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి పేర్కొన్నారు. మంగళవారం నంగునూరు మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం -1ని తనిఖీ చేశారు. ఎరువుల స్టాక్ (నిల్వ), పంపిణీ రిజిస్టర్లను పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్లో నమోదైన ప్రకారం ఎరువులు ఉన్నదీ లేనిదీ పరిశీలించారు. యూరియా పక్కదారి పడితే కఠిన చర్యలు తప్పవని చెప్పారు. యూరియా పంపిణీ సజావుగా అయ్యేటట్లు దృష్టి సారించాలని సూచించారు. ఎరువుల దుకాణాల్లో స్టాక్ వివరాలను క్రమం తప్పకుండా ప్రదర్శించాలని చెప్పారు. స్టాక్ రిజిస్టర్ లను నిర్వహించాలని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం నిర్వాహకుడు కారంపూరి శ్రీనివాస్ కు సూచించారు. అనంతరం అంతర్జాలం ద్వారా వ్యవసాయ విస్తరణ అధికారులు నమోదు చేసిన పంట సాగు వివరాలను నంగునూరు మండలం ఘనపురం గ్రామంలో తనిఖీ చేశారు. సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి ప్రతి రైతు పంట సాగు వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద తప్పకుండా నమోదు చేసుకోవాలని తెలిపారు. పంటల వివరాల నమోదు ఆధారంగానే రైతులు పండించిన పంటను ప్రభుత్వం కోనుగోలు చేస్తుందని పేర్కొన్నారు. మండల వ్యవసాయ అధికారి గీతతో పునః తనిఖీలో భాగంగా రైతుల పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. క్లస్టర్ల వారీగా వ్యవసాయ విస్తరణ అధికారులు నమోదు చేసిన రైతుల పంటల సాగు వివరాలను ప్రతి వారం పునః తనిఖీ చేస్తామని చెప్పారు. పునః తనిఖీలో భాగంగా ఘనపురం గ్రామంలో 15 సర్వే నెంబర్లకు చెందిన రైతుల వ్యవసాయ పొలాలకు వెళ్లి క్షేత్ర స్థాయిలో పంటలను సందర్శించినట్లు తెలిపారు. రైతులు తమ పంట సాగు వివరాలను నమోదు చేసుకోవడం తప్పనిసరి అని చెప్పారు. పంట సాగు వివరాల నమోదు ఆధారంగానే పంట నూర్పిడి అయిన తరువాత ధాన్యం కొనుగోళ్లు ప్రభుత్వం చేపడుతుందన్నారు. పంట సాగు వివరాలను నమోదు చేసుకోక పోతే ధాన్యం విక్రయాల సమయంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గీత, పాల్గొన్నారు.



# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

**దుబ్బాక మేజర్ న్యూస్:**



ఉద్యోగ జీవితంలో ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని మునిసిపల్ కమిషనర్ రమేష్ కుమార్ అన్నారు. మంగళవారం దుబ్బాక మునిసిపల్ కార్యాలయంలో ఎలక్ట్రీషియన్ గా పనిచేస్తున్న మల్లుగారి రాజిరెడ్డి పదవీ విరమణ సందర్భంగా ఆయనకు కమిషనర్ ఆధ్వర్యంలో పురపాలిక సిబ్బంది మెమెంటో అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారి శేష జీవితం ఎలాంటి ఒత్తిడి లేకుండా ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ శ్రీనివాస్ శానిటరీ ఇన్చార్జి శ్రీకాంత్ వర్క్ ఇన్స్పెక్టర్ బుస ప్రవీణ్ పుర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.